భూములు లాక్కునేందుకే ధరణిని రద్దు చేస్తామంటున్నరు..

వేలేరు: రైతుల నుంచి భూములను లాక్కునేందుకే కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేస్తామంటున్నరు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి నుంచి భూములను తీసుకునేందుకు అవకాశం లేదు. అందుకే ధరణిని రద్దు చేస్తామంటున్నరు. రైతుల భూములపై కన్నేసిన కాంగ్రెస్ నాయకులకు రైతులు గుణపాఠం చెబుతరు. రైతులకు తెలంగాణ ప్రభుత్వంలోనే మంచి జరుగుతంది. సీఎం కేసీఆర్ సార్ ధరణితో మా భూములను భద్రంగా ఉంచుతున్నరు. మా అనుమతి లేకుండా మా భూములపై హక్కులు మారే అవకాశం లేకుండా ఉన్నది. రైతులకు పెట్టుబడి సాయం అందించి కేసీఆర్ సార్ రైతులకు మేలు చేస్తున్నడు. రైతులకు ఏం సాయం చేయని కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తామంటే ఏట్లా ఉరుకుంటం. కాంగ్రెసోళ్లకు ఓటు వేయకుండా మళ్లీ మా కేసీఆర్ సార్‌కే ఓటు వేసి గెలిపించుకుంటం.

- బంక కొమురయ్య, రైతు, వేలేరు

మూడు గంటల కరెంట్ ఎట్లా సరిపోతది?

వేలేరు: రైతులకు 24 గంటల కరెంట్ వద్దు.. మూడు గంటల కరెంటే చాలు అన్న రేవంత్‌రెడ్డికి రైతుల కష్టాలు ఏం తెలుసు.. ఎకరం చేనుకు నీళ్లు పారియ్యాలంటే పొద్దుగాల నుంచి పొద్దుగూకే దాకా నీళ్లు కట్టాలి. తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతులకు ఉచితంగా 24గంటల పాటు నిరంతర కరెంట్ అందిస్తుండడంతో రైతులు చేన్లకు నీళ్లు కట్టుకుంటున్నరు. రైతులకు మూడు గంటలే కరెంట్ ఇస్తే ఏట్లా సరిపోతది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నట్లు ఆ మూడు గంటల్లో మూప్పై సార్లు కరెంట్ కోతలు ఉంటయ్. ఆ వచ్చిపోయో కరెంట్‌కు పోలాలు, చేన్లు ఎండిపోయి రైతులు ఆగమైపోతరు. అందుకే మూడు గంటల కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్‌ను ఇంటికే పరిమితం చేస్తం, 24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకుంటం.

- జినుకల కుమార్, రైతు, వేలేరు

మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు సురేశ్

కడియం గెలుపుతోనే మాదిగల అభివృద్ధి

లింగాలఘనపురం: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపుతోనే రాష్ట్రంలోని మాదిగలు అభివృద్ధి చెందుతారని ఎంఎస్ఎఫ్(మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) రాష్ట్రనాయకుడు కానుగంటి సురేశ్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఎంఎస్ఎఫ్ మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, జాతీయ అధ్యక్షుడు పాపన్న ఆదేశాల మేరకే కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతున్నామన్నారు. నాయకులు జనగాం శ్రీనివాస్, జనగాం సురేశ్, దాసరి రాజేశ్, నాగరాజు, శ్రీనివాస్, రాంచంద్రం, యాకయ్య, శ్రీను, సాయితేజ పాల్గొన్నారు.

కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి : జడ్పీటీసీ

లింగాలఘనపురం: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన బైక్‌ర్యాలీలు, ఇంటింటా ప్రచారాల్లో జడ్పీటీసీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకూ చేర్చాలన్నారు. నాయకులు కేమిడి యాదగిరి, మల్గ శ్రీశైలం, కేమిడి భిక్షపతి, గవ్వల మల్లేశం, ఎండీ జానీమియా, ఏదునూరి వీరన్న, కారంపురి చంద్రయ్య, ఎడ్ల రాజు, జంపన్న, శ్రీహరి, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కడియం కావ్య పరామర్శ

నివాళులర్పిస్తున్న కడియం కావ్య

ధర్మసాగర్, నవంబర్ 23 : బాధిత కుటుంబ సభ్యులను కడియం ఫౌండేషన్ వైర్ పర్సన్ కడియం కావ్య పరామర్శించారు. ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన చిర్ర రవీందర్ గౌడ్ కుమారుడు రాహుల్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న కావ్య గురువారం రాహుల్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆమె వెంట స్థానిక సర్పంచ్ చిర్ర కవిత, బీఆర్ఎస్ నాయకులు రాజు, చిర్ర కుమార్ పాల్గొన్నారు.

ఊరూరా కడియంకు కుల సంఘాల మద్దతు

చిల్పూరు : గౌడ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

చిల్పూరు, నవంబర్ 23 : మండల కేంద్రంలోని మల్కాపూర్, లింగంపల్లి, కొండపూర్, శ్రీపతిపల్లి గ్రామాల్లోని కులు సంఘాలు మద్దతిచ్చారు. గురువారం గీత కార్మిక సంఘం అధ్యక్షుడు, గౌడ సంఘం సభ్యులు, కులస్తులు కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి జడ్పీ చైర్మన్ సంపత్ సమక్షంలో సంపూర్ణ మద్దతిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడ్డవెల్లి కృష్ణారెడ్డి, జిల్లా కన్వీనర్ కనుకంటి రాజన్న, చిల్పూరు మండల గీత కార్మిక గౌడ సంఘం అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ జనగామ యాదగిరి, తెలంగాణ గౌడ సంఘం తాళ్లపల్లి జగన్నాథం, గౌరవ సభ్యుడు తాళ్లపల్లి బొందయ్య, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, తాళ్లపల్లి శివకుమార్, మాచర్ల ప్రవీణ్‌కుమార్, నారగోని రాములు, మోడం విజయభాస్కర్, రామ్‌దాసు, రంగు రమేశ్, కొయ్యడ శ్రీనివాస్, వైకుఠం, తండా లింగయ్య, బీ రామానాథం, చీకట్ల కుమార్ పాల్గొన్నారు.

గౌడ సంఘాల సంపూర్ణ మద్దతు..

జఫర్‌గఢ్: బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికే గౌడ సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు తెలిపారు. జఫర్‌గఢ్‌లో గురువారం మండలంలోని ఆయా గౌడ సంఘాల నాయకులతో కలిసి రాజు విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడన్నల సంక్షేమానికి, కుల వృత్తులకు ప్రోత్సాహమిచ్చిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గట్టు రమేశ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు గడ్డం రవీందర్, నాయకులు గట్టు మనోహర్, బూర్గు కొమురయ్య, చందర్ గౌడ్, నాగరాజు, కృష్ణ, సోమయ్య, వెంకన్న, సుభాష్ గౌడ్, రమేశ్, మేడిపల్లి శ్రీనివాస్, జఫర్‌గడ్, హిమ్మత్‌నగర్, సూరారం, కూనూరు, షాపల్లి, తీగారం గ్రామాల గౌడ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్: అభివృద్ధి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియంకు అండగా ఉండి.. ఎన్నికల్లో గెలిపిస్తామంటూ వివిధ కుల సంఘాల నాయకులు గురువారం మద్దతిచ్చారు. భారీ మెజార్టీతో కడియంను గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ఎన్నికలప్పుడే కనిపించే కాంగ్రెస్ అభ్యర్థిని నమ్ముకుంటే తమ జీవితాలు అదోగతి పాలవడం ఖాయమన్నారు.

భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం..

భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) సంఘం నాయకులు కడియం గెలుపు కోసం నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామని బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఐలయ్య అన్నారు. బీఎన్ఆర్‌కేఎస్ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియం శ్రీహరికి హామీ ఇచ్చారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్..

ఓట్ల కోసం మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను ఎన్నికల్లో వారు ఓటమి పాలయ్యేలా, కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలిచేలా కృషి చేస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఇన్‌చార్జి పొడిశెట్టి ప్రతాప్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేశ్ కన్నా తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం గెలుపునకు కృషి చేస్తామన్నారు. అలాగే కడియంకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

యాదవ సంఘం సభ్యులు..

గత ప్రభుత్వాలు యాదవులను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తూ పద్దెనిమిదేళ్లు నిండిన వారు జీవనోపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గొర్రెల యూనిట్లను అందించారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి గురువారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

కడియం గెలుపునకు అండగా నిలిస్తున్న అడ్వకేట్లు..

సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న వ్యక్తి కడియం శ్రీహరి విజయం సాధిస్తేనే నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందని కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతున్నట్లు అడ్వకేట్లు తెలిపారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ లీగల్ సెల్ ఇన్‌చార్జి కనకం రమేశ్ ఆధ్వర్యంలో కడియంకు మద్దతు తెలిపారు. కడియంకు మద్దతు తెలిపిన వారిలో బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌కే అలి, రాష్ట్ర కార్యదర్శి పీ కుమారస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు వీ సంపత్, ఆర్ కొమురయ్య, రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు, జనగామ, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వీరనర్సయ్య, నాయిని రామస్వామి సంఘం సభ్యులు, ఎమ్మార్పీఎస్ టీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేశ్, జిల్లా నాయకులు కానుగంటి సురేశ్, యశ్వంత్, మండలాధ్యక్షుడు చింతల జయరాజ్, కొడవటి తిరుపతి, డీ విజయకాంత్, పీ సురేందర్, జీ అనిల్ కుమార్, చింతల కుమార్, జనగాం సురేశ్, శ్రీనివాస్ రావు, మునిగల శ్రీకాంత్, సునీల్, బీ బంటి, నరేశ్, చింటూ, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు టీ భిక్షపతి, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు రమేశ్, వైస్ ఎంపీపీ కనుకయ్య, ఎంపీటీసీ యాదవ్, సర్పంచ్ మణెమ్మాయాదగిరి, రైతు బంధు సమతి సభ్యురాలు రమాదేవి, మందరాజు, ఎల్లయ్య, నరేందర్ యాదవ్, నియోజకవర్గ అడ్వకేట్లు రవీందర్, సాంబశివ రాజు, మల్లేశం, చంద్రశేఖర్, మొగిలి, కార్తీక్, రమేశ్, ఐలయ్య, అన్నపూర్ణ, శర్మకుమారి పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు

చిల్పూరు , నవంబర్ 23: మండలంలోని మల్కాపూర్‌లో గురువారం జడ్పీ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి ఇంటింటా అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలింపించాలని కోరారు. మండల బూత్ క్లస్టర్‌ర్లు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ రంజిత్‌రెడ్డి, రాజ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు మాధవరెడ్డి, సర్పంచ్ రవి, ఎంపీటీసీ సుధాకర్, ఉప సర్పంచ్ వంశీ, బీఆర్ఎస్ నాయకులున్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండలాధ్యక్షుడు ముసిపట్ల కుమార్, నియోజకవర్గం ఇన్‌చార్జి గాదెపాక నాగరాజు మాదిగ ఆయా గ్రామాల్లో నాయకులు, మహిళలు, ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పి నాయకులు చిరంజీవి, సంపత్, పద్మ, ప్రేమలత ఎల్లయ్య, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండల కేంద్రమైన జఫర్‌గఢ్, వడ్లెగూడెం గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. ఇంటింటా ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, వైస్ ఎంపీపీ కనుకయ్య, జఫర్‌గఢ్ ఎంపీటీసీ-1 జ్యోతి రజిత, ఎంపీటీసీ-2 ఇల్లందుల ప్రవంతి, తమ్మడపల్లి(ఐ) సర్పంచ్ గాదెపాక అనిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, సుధాకర్‌బాబు, మోహన్ రావు, మండల నాయకులు యాకయ్య, మొగిలి, ఎండీ నజీర్, సారంగం పాల్గొన్నారు,

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే కడియం శ్రీహరి గెలిపించాలంటూ గౌడ సంఘం నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. గురువారం మండలంలోని పాంనూర్, నమిలిగొండ, విశ్వనాథపురం, తానేదార్‌పల్లి గ్రామాల్లోని గౌడ సంఘం అధ్యక్షులను, సభ్యులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని మెజార్టీతో గెలిపించాలంటూ కోరారు. గౌడ సంఘం మండల నాయకులు రఘురాములు, ఐలోని సుధాకర్, పల్లె రవీందర్, ధశరథం, కుల పెద్దలు కుమారస్వామి, పులి యాకయ్య, బత్తిని శ్రీను, కోతి రాములు, స్వామి, సత్యనారాయ ణ, నరేశ్, కొమురయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్: తానేదార్‌పల్లిలో ప్రచారం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

జఫర్‌గఢ్: బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న నాయకులు